మహబూబాబాద్ రూరల్: అనంతాద్రి వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కేసముద్రం: కల్వల గ్రామంలో పంచాంగ పఠనం చేస్తున్న పండితులు, హాజరైన గ్రామస్తులు

మరిపెడలో పంచాంగం శ్రవణం చేస్తున్న అర్చకులు

ఘనంగా ఉగాది వేడుకలు

క్రోధి నామ సంవత్సరానికి ప్రజల స్వాగతం

ఆలయాల్లో భక్తుల పూజలు

పంచాంగం చదివి వినిపించిన అర్చకులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలు జిల్లాలో ఘనంగా జరిగాయి. శోభకృత్ నామ సంవత్సరానికి వీడ్కోలు పలికిన ప్రజలు మంగళవారం క్రోధి నామ సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. మామిడి తోరణాలతో ఇళ్లను అలంకరించుకొని, షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడి ఆరగించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, పిల్లాజెల్లా చల్లగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం అర్చకులు, వేదపండితులు పంచాంగ పఠనం చేయగా ఆసక్తిగా విన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, ఆమె భర్త రాజారాంమోహన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ అవసరాల ప్రసాద్‌శర్మ సిద్ధాంతితో గణింపబడిన శ్రీ చండీ పరమేశ్వరి పీఠం పంచాంగం, పంచాంగ డైరీ వారు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి స్వయంగా ఉగాది పచ్చడిని తయారు చేసి అందరికీ అందజేశారు.

గంగారం: కోమట్లగూడెం గ్రామంలోని కోదండరామాలయంలో అర్చకులకు ఉగాది పచ్చడి అందిస్తున్న మహిళ


తొర్రూరులో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దంపతులు, ఝాన్సీరెడ్డి

బయ్యారం: ఉగాది పచ్చడి వితరణ చేస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

డోర్నకల్: వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సెల్‌ఫోన్ అప్పగింత

దామెర, ఏప్రిల్ 9 : సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ ఆచూకీ తెలుసుకుని బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై కొంక అశోక్ మంగళవారం తెలిపారు. మంచిర్యాలకు చెందిన మహ్మద్‌తాజ్ మూడు రోజుల క్రితం హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తికి పెయింటింగ్ చేసేందుకు వచ్చి సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు సెల్‌ఫోన్ ఆచూకీ తెలుసుకొని అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

మద్యం పట్టివేత

పర్వతగిరి, ఏప్రిల్ 9: వడ్లకొండ గ్రామానికి చెందిన నంగనూరి చంద్రశేఖర్ కిరాణం షాపులో మద్యం విక్రయిస్తుండగా మంగళవారం పట్టుకున్నట్లు ఎస్సై జీ వెంకన్న తెలిపారు. రూ. 3907 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

పంట ఎండి.. కడుపు మండి..

- **పశువుల మేతకు వదిలిన పంట పొలాలు**
- **సాగునీరు లేక నెర్రలిస్తున్న పొలాలు**
- **10 రోజుల్లో వరి కంకి బుగ్గిపాలు**

నర్సింహులపేట, ఏప్రిల్ 9 : పంట చేతికొచ్చే సమయంలో నీళ్లు లేక కండ్ల ముందే ఎండిపోతుండడంతో రైతుల గుండెలు పగులుతున్నాయి. కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నాడు. నర్సింహులపేట మండలంలోని ఆకేరువాగులో చుక్క నీరు లేక పంటలన్నీ ఎండిపోతున్నాయి. మరో 20 రోజుల్లో పంట చేతికి వస్తుందనుకున్న సమయంలో సాగునీరు లేక వాగులో ఎక్స్‌కవేటర్‌ల సహకారంతో రెండు మూడు సార్లు గుంతలు తీసి ఒక గుంత నుంచి మరో గుంతలోకి మోటర్ సహకారంతో నీరు పోయించినా ఫలితం లేకుండా పోతుందని వాపోతున్నారు. కొమ్ములవంచ గ్రామంలో బావిలో పూడిక తీసేందుకు గంటకు రూ.4500 ఖర్చవుతున్నది. రైతు చందు లింగయ్య కౌలుకు తీసుకున్న రెండు ఎకరాలు వరి పంటను కాపాడుకునేందుకు మూడు సార్లు వాగులో రెండు గుంతలు తీశాడు. రెండు మోటర్లు పెట్టుకుని ఒక గుంత నుంచి మరో గుంతలో నీళ్లు పోయించి పంటను కాపాడుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

రెండున్నర ఎకరాలు ఎండిపోయింది

- గడ్డి షరిబాబు

రెండున్నర ఎకరాల పొలం కౌలుకు తీసుకుని రూ. 40 వేలు పెట్టుబడి పెట్టి వరి సాగు చేస్తే తీరా చేతికి వచ్చే సమయంలో సాగు నీరు లేక పంట ఎండిపోయింది. పదేళ్లలో ఇలాంటి కష్టం చూడలేదు. ఎంత చేసినా పంట కాపాడుకునే అవకాశం లేదు. ఇగో వచ్చే అగో వచ్చే నీళ్లు అంటూ చెప్పిన్రు తప్ప రాలేదు. పంట పూర్తిగా ఎండిపోవడంతో చేసిది లేక పంటను గొర్ల మేతకు అమ్మిన.

జయపురం శివారులో రైతు దడిగ లింగయ్య చేనులో వరిని మేస్తున్న గొర్రెలు

జయపురం ఆకేరు వాగులో ఒక బావి నుంచి మరో బావిలోకి నీరు వదులుతున్న రైతు అయిలయ్య

కొమ్ములవంచలో ఎక్స్‌కవేటర్‌తో పూడిక తీయిస్తున్న రైతు

పార్లమెంట్ ఎన్నికలకు సహకరించాలి

డోర్నకల్, ఏప్రిల్ 9: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని సీఐ ఉపేందర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని పెరుమాండ్లసంకీస, చిల్కోడు గ్రామాల్లో నిర్వహించిన రూట్‌మార్చ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికావొద్దన్నారు. కార్యక్రమంలో ఎస్సై సంతోశ్ రావు, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

పెరుమాండ్ల సంకీసలో రూట్ మార్చ్ చేస్తున్న సీఐ ఉపేందర్ రావు, సీఆర్‌పీఎఫ్ బలగాలు

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

- **29 బైక్‌లు, నాలుగు కార్లు, రూ. 48,200 స్వాధీనం**
- **10 మందిపై కేసు నమోదు**
- **పరారీలో మరికొందరు**

బైక్‌లను పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

నెల్లికుదురు, ఏప్రిల్ 9 : కోడిపందేలా స్థావరంపై పోలీసులు దాడి చేసిన ఘటన నెల్లికుదురు మండలంలోని మంగళవారం జరిగింది. ఎస్సై క్రాంతికిరణ్ కథనం ప్రకారం... మండలంలోని కాచికల్ ఆకేరువాగు బ్రిడ్జి సమీపంలో మంగళవారం కోడిపందేలు నిర్వహిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు ఎస్సై పోలీసు సిబ్బందితో కలిసి దాడి చేశారు. కోడిపందేలు ఆడుతున్న ఖమ్మం, నల్గొండ జిల్లాల వాసులతో పాటు తొర్రూరు, మహబూబాబాద్ ప్రాంతాలకు చెందిన 10 మందిని అదుపులోకి తీసుకొన్నారు. 33 కోళ్లు, 29 బైక్‌లు, 4 కార్లు స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. రూ.48,200 నగదును పట్టుకున్నారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

90 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

చెన్నారావుపేట, ఏప్రిల్ 9: మండలంలోని టేకులతండాలో సోమవారం రాత్రి పోలీసులు 90 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. నెక్కొండ నుంచి గూడూరు వెళ్లే ప్రధాన రహదారిలో టేకులకుంట తండా శివారులోని చెట్ల పొదల్లో దాచిన 90 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై గూడ అరుణ్ తెలిపారు. టాస్క్‌ఫోర్స్ ఎస్సై శరత్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ అశోక్, సత్యనారాయణ పాల్గొన్నారు.

దామెరలో ఘనంగా ఫకీర్‌షావలీ జాతర

ఎల్కతుర్తి, ఏప్రిల్ 9 : మండలంలోని దామెర గ్రామంలో ఏటా ఉగాది రోజు జరుపుకునే ఫకీర్‌షావలీ జాతర మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. హిందువుల పర్వదినమైన ఉగాది నాడే ముస్లింలు సైతం ఫకీర్‌షావలీ జాతర జరుపుకోవడం ఇక్కడ ఆనవాయితీ. ఉగాది నాడు హిందువులు భక్షాలు, పిండి వంటలు చేసుకొని పచ్చడి తాగిన అనంతరం సాయంత్రం గ్రామంలోని గుట్టపై గల ఫకీర్‌షావలీ సమాధుల వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. జెండాలను చేత పట్టుకొని గుట్టపైకి నినాదాలు చేసుకుంటూ వెళ్లారు. ఈ జాతరకు మండలం నుంచే కాకుండా భీమదేవరపల్లి, హసన్‌పర్తి, ధర్మసాగర్, హుజూరాబాద్, హనుమకొండ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నిర్వాహకులు రహీముద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఎస్సై గోదారి రాజ్‌కుమార్ బందోబస్తు చేపట్టారు.

నవ సమాజ నిర్మాణానికి

కవులు కృషి చేయాలి

మాట్లాడుతున్న ఉద్యాన వన పరిశోధన కేంద్రం రిటైర్డ్ అధికారి వెంకటరెడ్డి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 9 : కవులు నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన పరిశోధన కేంద్రానికి చెందిన రిటైర్ వ్యవసాయ విస్తరణాధికారి డీ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని బ్యాంక్ కాలనీలో శుభోదయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పండుగ పురస్కరించుకొని నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలను చైతన్యం చేసేలా కవుల రచనలు ఉండాలన్నారు. కుల మతాలు నవ సమాజ నిర్మాణానికి అడ్డుకాదని, గ్రామాల్లో సామాజిక రుగ్మతపై రచనలు, కావ్యాల రూపంలో పరిష్కారం చూపాలన్నారు. ఉగాది పండుగ ప్రతి ఇంటా వెలుగులు నింపాలన్నారు. కార్యక్రమంలో సంకెపల్లి శ్రీనివాసరెడ్డి, కీర్తనారెడ్డి, సత్యనారాయణ, రాజేందర్, దయానంద్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు రంజాన్ కిట్ల పంపిణీ

కేసముద్రం, ఏప్రిల్ 9: మండలంలోని 60 నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఇమ్దాద్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని మసీదులో రంజాన్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ నవాజ్ అహ్మద్, హాషం, షబ్బీర్, మున్వర్, ఖలీల్, హఫీజ్, నూరొద్దీన్ పాల్గొన్నారు.

ఘనంగా కొండలమ్మ జాతర

గార్ల, ఏప్రిల్ 9: పినిరెడ్డిగూడెంలో కొండలమ్మ తల్లి జాతర మంగళవారం ఘనంగా జరిగింది. గార్ల, బయ్యారం, డోర్నకల్ మండలాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజ లు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కాకతీయల కాలంలో నిర్మించిన కొండలమ్మ తల్లి ఆలయంలో ప్రతి ఏడాది ఉగాది రోజున జాతర నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి, మల్లేశ్ రెడ్డి, వెంకటరెడ్డి, భిక్షపతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

హుండీ పగులగొట్టి నగదు అపహరణ

దేవాలయంలో పగులగొట్టిన హుండీ

నర్సింహులపేట, ఏప్రిల్ 9: ఆలయంలోని హుండీని పగులగొట్టి నగదు అపహరించిన ఘటన మండలంలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని పెద్దనాగారం స్టేజీ గ్రామ పంచాయతీలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోకి చొరబడి, హుండీని పగులగొట్టి సుమారు రూ.10వేల నగదును అపహరించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

దొరికిన సెల్‌ఫోన్ అప్పగింత

గిర్మాజీపేట, ఏప్రిల్ 9: వరంగల్ చౌరస్తాలో మంగళవారం రోడ్డుపై తనకు దొరికిన రూ. 24 వేల విలువైన సెల్‌ఫోన్‌ను మామిడి గోపాల్ ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ మచ్చ శివకుమార్ సమక్షంలో బ్లూకోల్ట్ సిబ్బంది రాజయ్యకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు. అనంతరం సిబ్బంది మండిబజార్‌కు చెందిన బీటెక్ విద్యార్థినిదిగా గుర్తించి, ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్‌ను సీఐ అభినందించారు.